కథానిక

# మేకలు క్షమించేయా?

## మంథా వెంకట రమణారావు

డదీసి, వాటి మాంసాన్ని ముక్కలుగా కొట్టి, తూకం వేసి వండుక తినేందుకు అమ్మే మానవుల మధ్య జరిగే మాంసం బేరం చూసి, గమనించి, అర్థంచేసు కొని ఎంత తల్లడిల్లేవో! కన్నీరు కార్చి ఉండేవి, లబోదిబోమని ఏడ్చి ఉండేవి. సంతాప సభలు జరిపి శ్రాద్ధ కర్మలూ అవీ పెట్టి ఉండేవి. చచ్చిపోయి మానవుల కడుపులలోకి వెళ్లి పోయిన బంధువుల ఆత్మశాంతి కోసం దేవుణ్ణి ప్రార్థించి ఉండేవి. కాని అవి ఏమీ చెయ్యడం లేదు.

రుచులనీ, అభిరుచులనీ, ఆకలినీ తీర్చు కుందుకూ, మరి కొందరు లాభాలు గడించేందుకూ, మానవుడు రేపు తెలతెలవారుతుండగానే తనకు విధించ బోయే మరణ దండన గురించి వాటికి తెలీదు.

ఓ మోపెడు ఆకులో, రొడ్డో తమరిని కొయ్యలకి కట్టినవాడు తమకు పడేస్తే బాగుణ్ణు! ఓ కడవడు నీళ్లు పోస్తే బాగుణ్ణు!

హమ్మయ్య! కాస్తంత రొడ్డని రెండు మానవ హస్తాలు తమ ముందు తెచ్చి పడేసేయి! ఒక చిన్న గోలెంలో నీళ్లు ఆ హస్తాలు పోసేయి. బిలబిలా మంటూ పోయి ఆ నీరు తాగేయి. ఆ మానవుని హస్తాలని కృతజ్ఞతతో నాకేయి. అవే హస్తాలు తమ పీకలని ఉత్తరిస్తాయని వాటికి తెలీదు!

రొడ్డ తిని, నెమరు వేస్తూ కూరు చున్నాయి. ప్రాణం కాస్త కుదుట పడింది.

అంగటిలో మేక మాంసం కొనడం అమ్మడం జరిగి పోతోంది.

కిలో ఎంత? పది రూపాయలు ఏమిటీ? అంత ఖరీదా? ఏం చెయ్యడం సార్ రొడ్డ ఖరీదు... మేపుడు ఖరీదులు పెరిగి పోయేయి. మేకలు ఏపుగా ఎద గడం లేదు సార్. మేక మెదడెంత? మెదడు ఒక్కంటికీ ఓ మూడు రూపాయ లివ్వండి. మేక మేధస్సు విలువ మూడు రూపాయలు. వేపుక, మసాలా వేసుక కూర చేసుక తింటే ఎంతో బాగుంటుంది సార్!

* * *

అటువంటి సమయాన మానవ భాషా, మేక భాషా తెలిసిన ఒక ముసలి మేకని, స్వాముల వారి వంటి మేకని తెచ్చి వాటి మధ్య కట్టేడు కసాయి వాడు.

ఆయన మేక భాషలో మేక భాష్యం చెప్పనారంభించేడు.

"తోటి మేకలారా!! సృష్టిలోని అన్ని జీవులలోకీ అతి ఉత్కృష్టమయిన జీవులం! మన మేధస్సుకున్న విలువ మరే మేధస్సుకీ లేదు! మన మేధస్సు, మనం ఎంత ఉన్నతులం అంటే మన కేనాడూ దురాలోచనలు రావు! మనం దేవుడి ముద్దు బిడ్డలం! శాకాహారులం! ఏ ఒక జీవినీ హింసించి ఎరుగం. అన్య జీవులని హింసించే ఆయుధాలు మనం కని పెట్టలేదు. యంత్రాలని కనిపెట్టి ప్రకృతినీ, తక్కిన జీవులనీ మనిషిలా మనం స్వార్థం కోసం ఉపయోగించు కోవడం లేదు. ఓసారన్నా అసత్యం మనం పలకలేదు. మేకల్ని మేకలం

హింసించు కోలేదు. ఒకరి ఆస్తి కోసం ఆశించలేదు మనం. పెడితే తింటున్నాం. లేనప్పుడు పస్తులుంటున్నాం. మరణిం చేక కూడా మన శరీరాలు నిరుపయోగం కావు. మన మాంసాన్ని ఎంతో ఆనం దంగా తింటాడు మనిషి. మన చర్మం చెప్పులకి ఉపయోగ పడుతుంది మనిషికి. ఎముకలు భూసారంగా వారికి పనికొస్తున్నాయి. పరోపకారం మన లక్ష్యం. మన పాలు తాగి నందు వల్లే వారి అహింసా నాయకుడు అహింసే మార్గంగా అవలంబించి దాస్యం నించి వారిని విముక్తులను చెయ్యగలిగేడు! కాబట్టి మనం దేవుడి దగ్గరకు వెళ్ళిపోతాం!

"జన్మలన్నింటిలోకి నికృష్ట మయి నది మానవ జన్మ! మనిషి అబద్ధా లాడందీ బతకలేడు. తక్కువ జీవులని చంపి కాల్చుక తినందీ బతక లేడు. దొంగతనం అతడి వృత్తి. అన్యుల మీద ఆధారపడందీ మనిషికి ఉనికి లేదు. మనం ఏమంటాం? "మానవ సేవే మాధవ సేవ" అని. "మేకల సేవే మాధవ సేవ" అని మనం అనం. కాని మనిషి తన సేవే అనగా మానవ సేవే మాధవ సేవ అంటాడు! తన జాతిని తనే హింసించే స్థితిలో ఇంకా కూరుక పోయి ఉన్నాడన్న మాట!

"కాబట్టి దేవుడ్ని ధ్యానం చేసి నిద్రపొండి! రేపు ఉదయమే దేవుడ్ని చేరుకుంటాం!" అంటూ మేకల స్వామి ఉపదేశించాడు మేకల భాషలో.

మర్నాడు కసాయివాడు మేకలని ఒక రాతి దగ్గరకు తీసుక పోయి పీకలు నరికేడు.

పీకలు ఎగిరిపోతూ ఉన్నా మేకలు ఎదురు. . తిరగలేదు. నిశ్శబ్దంగా ప్రాణాలు అర్పించేయి, కసాయి వాడి లాభం కోసం!

ఆఖరికి మేక స్వామి వంతు రాగా ఒక్కసారి కళ్లు మూసుకొని: "దేవుడా! మనిషిని క్షమించు! వీడు కసాయి వాడు! అజ్ఞాని – అపశ్రుప్రాయుడు! అతడికి తెలీదు అతడేం చేస్తున్నదీ!" అని తల ముందుకు వంచేడు మేక స్వామి, కత్తి వేటు కోసం!

## నిదుర లేచిన నిప్పు

### కలచవీడు మురళీధర్

వేకువలో తొంగిచూస్తూ
చీకటి వొళ్లు తడుముకుంది
వేసవిలో నిదుర లేస్తూ
నిప్పు కళ్లు నులుముకుంది.

తడుము కొన్న చీకటికి
వొళ్లంతా వేకువలే.
నులుము కొన్న కళ్లల్లో
నిలువెల్లా అగ్నిగోళాలే.

మత్తు వదిలింది.
మగత వదిలింది.
మంచును దట్టించి నమరతుపాకి
మ్రోగింది ఫిరంగిలా.
మ్రోగింది ఫిరంగిలా.
మూగవడ్డ గగనంలో.

మ్రోగింది ఫిరంగిలా
మూల్గుతున్న జగంలో.